# ప్రజలు విచక్షణతో ఓటు వేయాలి

- అభివృద్ధికి కారకులు ఎవరో.. నిరోధకులు ఎవరో గుర్తించాలి
- మోస పోతే గోస పడుతాం
- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి



నల్లగొండ పద్మావతీకాలనీలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ, అక్టోబర్ 19 : నల్లగొండ ప్రజలు అభివృద్ధికి కారకులు ఎవరో...అభివృద్ధి నిరోధకులు ఎవరో గుర్తించి తమ ఓట్లు వేయాలని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి సూచించారు. నల్లగొండ పట్టణంలోని 20,41,42 వార్డుల్లో గురువారం ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ ఇప్పటి దాక మోస పోవడం వల్లనే మోసం జరిగిందని మరోసారి మోస పోతే గోస పడతామనే ఆలోచనతో విచక్షణతో నిర్ణయం తీసుకోవాలని అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి మరో సారి గెలిపించాలని కోరారు. పట్టణంలో ప్రతి వార్డులో నెలకొన్న సమస్యలు తన దృష్టికి రాగానే ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సీఎం కేసీఆర్ అన్ని వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అవి పూర్తి స్థాయిలో అమలు కావాలంటే రాష్ట్రంలో సీఎం కేసీఆరే రావాలని అన్నారు. పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టినట్లుగా ఈ సారి అధికారంలోకి రాగానే మార్చి నుండే ఆసరా పింఛన్‌తో పాటు తెల్ల కార్డు కలిగిన వారికి ఉచిత బీమా అమలు చేయనున్నట్లు తెలిపారు. గతంలో నిత్యం కరంటు సమస్యలతోనే ప్రజలు ఇబ్బందులు పడుతుంటే తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి కరెంట్ సమస్యలు లేకుండా తెలంగాణ ముం దుకు పోతున్నది అన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ నేతలు సుంకరి మల్లేశ్ గౌడ్, మాలె శరణ్యారెడ్డి, కంచనపల్లి రవీందర్ రావు, సింగం రాంమోహన్, లక్ష్మి, యాట జయప్రదా రెడ్డి, సరోజన రెడ్డి, విజయారెడ్డి, సంకు ధనలక్ష్మి, కత్తుల సంధ్య పాల్గొన్నారు.

### హోరెత్తిస్తున్న గులాబీ నేతల ప్రచారం

ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి నల్లగొండలో చేపడుతున్న ప్రచారంలో గులాబీ కార్యకర్తలు ఉత్సాహంతో పాల్గొని ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో గురువారం ప్రచారం చేయగా యువత, మహిళల్లో విశేష ఆదరణ లభించింది. ఉదయం పద్మావతి కాలనీ నుంచి మొదలు పెట్టిన ప్రచారం మధ్యాహ్నం లీలావతి ఆస్పత్రి సమీప కాలనీలు, అంధుల పాఠశాల ప్రాంతాల్లో ఉన్న పలు కాలనీల్లో తిరిగి నల్లగొండ అభివృద్ధి కావాలంటే మరో సారి తనకు అవకాశం ఇవ్వాలని కంచర్ల ఓటర్లను అభ్యర్థించారు.

## ఓటును వినియోగించుకునేలా చైతన్యం కల్పించాలి

- మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ.రమణాచారి, జడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి





సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ డాక్టర్ కేవీ రమణాచారి

నీలగిరి, అక్టోబర్ 19: ప్రతి ఒక్కరూ ఓటు వినియోగించుకునేలా చైతన్యం కల్పించాలని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ రమణాచారి, జడ్పీ చైర్మన్ ప్రేమ్‌కరణ్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో గురువారం సాయంత్రం ఓటు హక్కు వినియోగం, సీ-విజిల్ యాప్‌లపై వార్డు ఆఫీసర్లు, ఆర్పీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఓటర్లు ప్రలోభాలకు గురికాకుండా ముఖ్యంగా మద్యం, డబ్బు, బహుమతులు తీసుకోకుండా నిజాయితీ ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలన్నారు. నల్లగొండ పట్టణంలోని 55 పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ శాతం రాష్ట్ర సరాసరి కన్నా తక్కువగా ఉన్నందున అప్రాంతంలోని ఓటర్లను చైతన్యం చేయాలన్నారు. ఎన్నికల్లో ప్రలోభాలకు గురయ్యే అవకాశాలు ఉన్న ప్రాంతాల్లో సీ విజిల్ యాప్‌ను ప్రతి ఒక్కరికి డౌన్‌లోడ్ చేసి ఫిర్యాదు చేసేలా ప్రోత్సాహించాలన్నారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ, కోఆర్డినేటర్ అరుణ్‌కుమార్, వార్డు అఫీసర్లు పాల్గొన్నారు.



శిక్షణకు హాజరైన వార్డు ఆఫీసర్లు, ఆర్పీలు

## 23న దసరా జరుపుకోవాలి

- తెలంగాణ విద్వత్సభ నల్లగొండ జిల్లా కన్వీనర్ పెన్నా మోహనశర్మ

రామగిరి, అక్టోబర్ 19: విజయదశమి(దసరా) పండుగను ఈ పర్యాయం ఈనెల 23న జరుపుకోవాలని తెలంగాణ విద్వత్సభ నిర్ణయం చేసిందని ఆ సభ కన్వీనర్ పెన్నా మోహనశర్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ పీఠాదీశులు, తెలంగాణ విద్వత్సభ అధ్యక్షుడు యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి, కార్యదర్శి గౌరీభట్ల దివ్యజ్ఞాన సిద్ధాంతితోపాటు అందరు ఆమోదం చేశారని గుర్తుచేశారు. ఈనెల 24న మంగళవారం రోజున రాజ్ఞాం పట్టాభిషేకాన్ని ఆచరించాలని కోరారు.

## బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించాలి

- భువనగిరిమార్కెట్ కమిటీ చైర్మన్ రాజేందర్‌రెడ్డి

భువనగిరి అర్బన్, అక్టోబర్ 20 : సీఎం కేసీఆర్ నూతనం రూపొందించిన బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను గడపగడపకూ వెళ్లి ప్రజలకు వివరించాలని మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 32వ వార్డులో కౌన్సిలర్ గోమారి సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన గురువారం వార్డు కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి గెలుపుకోసం ప్రతి ఒక్కరూ పని చేయాలని చెప్పారు. సమావేశంలో వార్డు కౌన్సిలర్ గోమారి సుధాకర్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు రాచమల్ల రమేశ్, నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేందర్‌రెడ్డి

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- డీఆర్‌డీఏ పీడీ కాళిందిని
- నల్లగొండ, నార్కట్‌పల్లి మండలాల్లో కేంద్రాలు ప్రారంభం



నార్కట్‌పల్లి : నెమ్మానిలో కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న డీఆర్‌డీఓ కాళిందిని

నల్లగొండ రూరల్/ నార్కట్‌పల్లి, అక్టోబర్ 18 : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డీఆర్‌డీఏ పీడీ కాళిందిని కోరారు. నార్కట్‌పల్లి మండలం నెమ్మాని, నల్లగొండ మండలం కుదావాన్‌పూర్ గ్రామాల్లో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాలను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. కుదావన్‌పూర్‌లో డీఎస్‌ఓ వెంకటేశ్వర్లు, డీఎం నాగేశ్వర్‌రావు, డీపీఎం రామలింగయ్య, ఏపీఎం సైదులు, సీసీ నర్సింహ, వీబీకే రెగట్టే నాగలక్ష్మి, మహిళ సంఘం అధ్యక్షురాలు యెన్న అనిత, అలివేలు ,రేణుక, అరుణ, రైతులు దూదిపాల జాన్‌రెడ్డి ,సత్తిరెడ్డి, వెంకట్‌రెడ్డి, అశోక్ రెడ్డి నార్కట్‌పల్లిలో తాసీల్దార్ పద్మ, ఎంపీడీఓ యాదగిరి, ఏపీఎం డి.మైసేశ్వర్‌రావు, ఏపీఓ యాదయ్య,ఆర్ఐ తరుణ్, మండల సమాఖ్య అధ్యక్షురాలు బుర్రి సుజాత, విజయ్ భాస్కర్, రమేశ్, కృష్ణవేణి, ఏఈఓ విష్ణువర్ధన్ రెడ్డి, సీసీ జ్యోతి, వీఓఏ నూర్జహాన్, రైతులు పాల్గొన్నారు.

తిప్పర్తి : మండలంలోని మామిడాల గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏపీడీ సరస్వతి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మహేందరెడ్డి, ఏపీఎం శ్రీదేవి, సీసీ టి.రామస్వామి, సంఘబంధం అధ్యక్షురాలు మంగమ్మ, వీఏఓ యాదమ్మ పాల్గొన్నారు.



తిప్పర్తి: మామిడాలలో కేంద్రం ప్రారంభిస్తున ఏపీడీ సరస్వతి

## దుర్గమ్మకు జడ్పీటీసీ పాశం రాంరెడ్డి పూజలు



తిప్పర్తిలో కోటమైసమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న జడ్పీటీసీ రాంరెడ్డి

తిప్పర్తి,అక్టోబర్ 19 : మండలంలోని మామిడాల గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గమాత విగ్రహం వద్ద తిప్పర్తి జడ్పీటీసీ పాశం రాంరెడ్డి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తిప్పర్తిలో కొత్త ఏర్పాటు చేస్తున్న కోట మైసమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతుదుర్గమాత నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రమేశ్, నాయకులు మోష, బొల్లెద్దు వెంకన్న, ఈదయ్య, అనుముల పురి నవీన్, ఉయ్యాల నాగరాజు, నలపరాజు శ్రీనివాస్ పాల్గొన్నారు.

### ఘనంగా కుంకుమార్చన, అన్నదానం

చండూరు: చండూరులోని ముత్యాలమ్మనగర్‌లో భవాని సేన ఆధ్వర్యంలో గురువారం కుంకుమార్చన, అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో చిరువెల్లి హరికిషన్ శర్మ అన్నదాతలు కందగట్ల ఆంజనేయులు యాదమ్మ, కర్నాటి భిక్షమయ్య, ఇందిరమ్మ దంపతులు, తిరందాసు శ్రీను , తిరందాసు దామోదర్, నందు, జెల్ల నాగరాజు, తిరందాసు రామలింగం, గంజి గణేశ్, తిరందాస్ శ్రీకాంత్, కర్నాటి నాగరాజు పాల్గొన్నారు.

### మహచండీ దేవిగా అమ్మవారు

చిట్యాల : దేవీ శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం అమ్మవారు మహచండీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. చిట్యాల కనకనదుర్గ ఆలయంలో అమ్మవారిని 108 చీరెలతో అలం కరించారు.

మహిళా భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకొని కుంకుమ అర్చనలు చేశారు. పూజారి దౌలతాబాద్ వాసుదేవశర్మ ఆచార్యత్వంలో చైర్మన్ శీలా సత్యనా రాయణ, అధికారి అంబటి నాగిరెడ్డి, కమిటీ స భ్యుల ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహి స్తున్నారు.

## తెలంగాణ సంస్కృతిని భావితరాలకు వివరించాలి

- ఐంఎఏ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ అనితారాణి

నీలగిరి, అక్టోబర్ 19 : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను విద్యావంతులు, మేధావులు, తల్లిదండ్రులు భావితరాలకు వివరించాలని ఐఎంఏ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ అనితారాణి సూచించారు అన్నారు. గురువారం రాత్రి ఐఎంఏ భవన్‌లో మహిళ డాక్టర్లు బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించారు. డాక్టర్లు ప్రతిరోజు వృత్తిలో ఎంతో బిజీగా ఉంటారని సంప్రదాయాలను తమ పిల్లలకు కూడా వివరించేందుకు సంబురాలు జరుపుకుంటున్నామని చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్లు సుచరిత, వసంతకుమారి, లీలావతి, అరుంధతి, రాజేశ్వరి, పద్మ, అవంతి, రాజేశ్వరి, నరహరి, అనూష, హేమలత, వసుంధర, శోభారాణి, గౌరిశ్రీ, లావణ్య, దేవిక ఉన్నారు.



ఐఎంఏ భవన్‌లో బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న డాక్టర్లు